

నీ గుండె కార్చిన కన్నీళ్ళు

దీపావళి కథల పోటీలో రు.600 బహుమతి పొందిన కథ

ఆ పిట్ట మళ్ళీ వచ్చింది!

"హయ్యో!" అంటూ విసుగ్గా ముఖం చిట్లించింది వసుంధరమ్మ. దీని పోరు పడలేను బాబూ అన్నట్లు మూతి విరిచింది.

అందమైన చిన్న పిట్ట! చిక్కిపోయిందేమో మరీ నాజూగ్గా కూడా ఉంది. నేల మీద చతికిలబడి చేటలోని బియ్యంలో రాళ్ళు, వడ్లగింజలు ఏరుతున్న వసుంధరమ్మ ముందు వాలి, కిచకిచ లాడుతోంది. అందంగా, తీయగా కాదు.... జాలిగా, దయనీయంగా.

వసుంధరమ్మ ఏరి పారేసిన వడ్ల గింజల్ని అది తినటం లేదు. ఆ వడ్ల గింజల్ని తినటానికి దానికి అభ్యంతరాలేమీ లేవు. పూరి హక్కు వుంది.

వసుంధరమ్మ ఆ హక్కు ఎప్పుడో ఇచ్చి వుంది. హక్కు వుంది; ఎదుట వడ్లగింజలూ వున్నాయి; తినటానికి దానికి నోరూ, ఆకలీ కూడా వున్నాయి. అయినా అది తినటం లేదు! కిచికిచమంటూ అరుస్తోంది దీనంగా, జాలి జాలిగా.

వసుంధరమ్మ విసుగ్గా మరి గుప్పెడు బియ్యం గింజలు దాని ముందు వేయబోయి, మళ్ళీ ఆగి చేటలోనే పడేసుకుంది.

"ఎందుకూ దండగ! తింటుందా పెడుతుంటేనా"

పిట్ట అరుస్తూనే వుంది.

"దీని నోరు పడ, బాకాలాగా ఇంత లావు నోరు పెట్టుకుందిగానీ భాషేమిటో తెలిసి చావదు కదా! గింజలేస్తే తినదు. మళ్ళీ అరుస్తుంది. ఛీ ఛీ పాడు గోల" అని సణుక్కుంటూ చేటతో విసురుగా చెరగ సాగింది.

ఆ విసురుకు అది ఒక్క గెంతు దూరంగా గెంతి మళ్ళీ వసుంధరమ్మ చెరగటం ఆపే దాకా పిచ్చి గోల చేసింది. వసుంధరమ్మ చెవులు గింగిర్లెత్తిపోయి చెరగటం ఆపు జేసింది.

పిట్టగోల కొంత తగ్గింది

ఆమె కళ్ళలోకి చూస్తూ మళ్ళీ జాలిగా, జాలి జాలువారగా... కిచ కిచ... కిచ కిచ!

ఆ ఇంట్లో వసుంధరమ్మా, ఆమె భర్త రంగారావుగారూ మాత్రం వుంటారు. పెద్ద కొడుకు కృష్ణ మద్రాసులో ఇంజనీర్‌గా వుంటున్నాడు, తర్వాతది ఆడపిల్ల మాలతి. పెళ్లయి అత్తవారింట్లో వుంది. చివరి సంతానం మళ్లీ అబ్బాయి. హైదరాబాదులో 'లా' చదువుతున్నాడు మోహన్. పిల్లలు అడపా దడపా వచ్చి వెళ్ళినా ఇంట్లో వుండేది మాత్రం ఆ ఇద్దరే. రంగారావుగారు రిటైర్ అయ్యాక స్వంతాల్లో ఉన్నారు సొంత ఇల్లు కట్టుకుని భార్యతో ప్రశాంతంగా కాలం గడుపుతున్నారు.

పిల్లల్లేని ఇల్లూ, వుండేది తామిద్దరే కాబట్టి వసుంధరమ్మకు పెద్దగా పనేమీ వుండదు. ఉన్న కొద్దిపాటి పనీ తొందరేమీ లేకుండా తీరిగ్గా, మామూలుగా చేసుకుంటూ వుంటుంది.

బియ్యం బస్తా తేగానే పని మనిషి చేసి పోసినా వసుంధరమ్మకు తృప్తిగా వుండదు. ప్రతిరోజూ రెండు గ్లాసుల బియ్యం చేటలో పోసుకుని, వసారాలో చతికిలబడి తీరుబాటుగా గింజ గింజా ఏరుకుని గానీ ఎసట్లో పోసుకోదు. అదిగో, ఆ అలవాటుతోనే మొదలయింది అసలు కథ!

ఒకరోజు అలాంటి సమయంలోనే ఎక్కడి నుండి వచ్చాయో రెండు పిట్టలు (పిచ్చుకలు) ఒకటి ఆడదీ, మరొకటి మగదీ వచ్చి చేట ముందు వారి అంతవరకూ ఏరి పడేసిన వడ్లగింజల్ని కిచకిచలాడుతూ, ఏరుకు తినసాగాయి. తన పిల్లల్ని గురించి ఆలోచించుకుంటూ బియ్యం ఏరుతూన్న వసుంధరమ్మ తన ప్రశాంతతకు భంగం కలిగినట్టుగా "హుష్" అంటూ పైట చెరుగుతో వాటిని అదిలించింది. రెండు కాళ్లూ ఒకేసారి లేపి గమ్మత్‌గా ఎగిరి దూరంగా వెళ్లినా మరు క్షణం మళ్లీ వచ్చి వాలాయి. పడిన గింజను పడినట్టు మిషన్ కంటే వేగంగా, నైపుణ్యంగా ముక్కుతో ఒలుచుకుని తినేస్తున్నాయి. మళ్లీ అదిలించింది వసుంధరమ్మ. బుర్రుమని ఎగిరి దూరంగా వెళ్ళి పడ్డాయి.

తల వంచుకుని మళ్లీ రెండు వడ్లగింజలు ఏరిపడేసింది ఆమె. మళ్లీ వచ్చి వాలాయి పిట్టలు.

మళ్లీ తోలటం!
మళ్లీ వాలటం!!
ఇదే తంతు!!!

ఇలాగే మూడురోజులు గడిచిపోయాయి.

నీ గుండె కార్చిన కన్నీళ్లు

కూతుర్ని చూడడానికి వెళ్లిన రంగారావు గారు ఆ రోజు తెల్లవారు ఝామున తిరిగి వచ్చారు.

ఉదయం పది గంటలకు రంగారావుగారు వసారాలో పడక్కుర్చీలో ఆరాంగా కూర్చుని పేపర్ పట్టుకున్నారు. వసుంధరమ్మ చేటలో బియ్యం పోసుకుని భర్తకు దగ్గరగా నేలమీద చతికిల బడింది.

బియ్యాన్ని వేళ్లతో అటూ ఇటూ కదుపుతూ "అమ్మాయి విశేషాలేం చెప్పారు కాదు" అంది.

"అమ్మాయికేం దివ్యంగా వుంది. 'అమ్మను కూడా తీసుకువస్తే బావుండేది నాన్నా' అంది" అన్నారు రంగారావుగారు పేపర్ ముడుస్తూ.

"అలా అందా! నా తల్లి!" అంది వసుంధరమ్మ సంబరంగా.

"లేదు. నేనే అంటున్నాను" అన్నారు నవ్వుతూ.

ఉడుకున్నట్లుగా నొసలు చిట్లిస్తూ "సర్లేండి. ఈ వయసులో గూడాను సరసాలు! ఇంతకూ అల్లుడుగారెలా వున్నారు? అమ్మాయిని పండగకు పంపుతారంటనా?" అని అడిగింది.

"వాళ్ళకు శలవులేవో కలిసి వస్తాయట. కాశ్మీర్ ట్రిప్ వేసుకోవాలనే ఆలోచనలో వున్నట్టున్నారు. బలవంతం చేస్తే కాదనరనుకో. కానీ మన సంతోషం కోసం వాళ్ళ సరదాల్ని పాడు చేయటమెందుకు? వెళ్ళిరానీ. అబ్బాయిలు వస్తారు కదా"

"పెద్దబ్బాయి కాన్ఫరెన్సుకేదో వెళ్ళాలని రాసినట్టున్నాడు కదండీ" అంది వసుంధరమ్మ కొంచెం నిరాశగా.

"పెద్దవాడు కాకపోతే చిన్నవాడు. వాడూ రాకపోతే మనిద్దరం. నీకు నేనూ నాకు నీవూ.. ఎంత సరదాగా వుంటుందనీ!" కొంటెగా చూశారు రంగారావుగారు

"మనిద్దరమా! బాగుంది సంబరం!" మూతి తిప్పింది.

"ఏం? ఎందుకు బాగుండదు? మర్చిపోయావా మన పెళ్ళయిన కొత్తలో మీ అన్నయ్య పండగకు పిలవడానికొస్తే పండగ మనిద్దరమే చేసుకోవాలని ముచ్చటపడి, నీవేమో మైల పడ్డానంటు మూలన చాప పరిచావు నేనేమో క్యాంపు కెళ్లాలంటూ సూట్‌కేస్ సర్దుకున్నాను. అప్పుడు మీ అన్నయ్య "అయ్యో మా చెల్లాయికి భోజనమెలా మరి? ఈ మూడు రోజులూ నేను వుండిపోతాను లెండి బావగారూ" అంటూ మడుగు కట్టుకోబోవటం, కథ అడ్డం తిరగడంతో మనం కంగారు పడిపోవటం, అంతలో మా పిన్ని కూతురు రావటం, 'మా చెల్లాయి భోజనానికిబ్బంది లేద'ని మీ అన్నయ్య సంతోషపడి వూరికి బయలుదేరటం, ఆ తర్వాత మా చెల్లాయిని పంపేయటానికి మనం అవస్థపడటం..."

వసుంధరమ్మ సిగ్గుపడిపోయింది.

"మరిప్పుడు ఆ అవకాశం వచ్చినా దిగులు పడ్తావేం?"

"చాల్లెండి, వయసు ముదిరినా ..." ముసి ముసి నవ్వులు నవ్వింది వసుంధరమ్మ.

"ఏ వయసయితేనేం వసుంధరా? మనం భార్యాభర్తలం. అంతే" అంటూ చిలిపిగా నవ్వారు.

వసుంధరమ్మ హృదయం వయసుతో సంబంధం లేకుండా పులకించిపోయింది.

"మరిక్కడి విశేషాలేమిటి?

సంగీతచికిత్సలో కోర్సులు!

పశ్చిమజర్మనీలోని హీడిల్‌బర్గ్‌లో సంగీత చికిత్సలో కోర్సులను ప్రవేశ పెడుతున్నారు. మానసిక వైఫల్యాలకు సంగీత చికిత్స ఉత్తమమని ఇదివరకే నిరూపింపబడింది. సంగీత చికిత్సలో కోర్సులను ప్రవేశ పెట్టడం ఇదే ప్రథమం. మానసిక వైఫల్యాలు, నరాల బలహీనత, మత్తుమందులకు అలవాటు పడటం, చిన్న పిల్లల్లో పెరుగుదల తగ్గిపోవటం వంటి విపరీతాలను సంగీత చికిత్స తోడ్పడగలదు. ఈ కోర్సులో చేరే వారు సంగీత విద్వాంసులు కానక్కర్లేదు. అయితే సంగీతం గురించి కొంత తెలియాలి. ఇది నాలుగు సంవత్సరాల కోర్సు. సంగీత చికిత్సతో పాటు, సైకాలజీ, వైద్యం మొదలైనవి కూడా ఈ కోర్సులో బోధిస్తారు.

శ్రీ లక్ష్మి B. A., B. Com ఎంట్రన్స్ సెంటర్

(1982 జూన్ బ్యాచ్‌లో 92 % ఉత్తీర్ణత)

ఏ విద్యార్హత లేకుండా 20 సం ములు నిండినవారు ఒక్క సంవత్సరములో 'ఎంట్రన్స్' వ్రాసి ఆంధ్రా యూనివర్శిటీ B. A.,/ B. Com ఇంగ్లీషు / తెలుగు మీడియంలో చదువవచ్చును. అత్యుత్తమ పోస్టల్/నోరల్ కోచింగు. తేలిక పద్ధతిలో వ్రాయబడిన నోట్సు, తక్కువ ఫీజు. వివరములకు ప్రాస్పెక్టసు మరియు అప్లికేషన్ కోసం రూ 3/— M. O.

DIRECTOR

SREE LAXMI TUTORIALS

VELPULAVARI St., WAHAB CHOWK - TENALI - 522 201 (A. P)

తాజావార్తలకు, ప్రత్యేక శీర్షికలకు, వైవిధ్యంగల వ్యాసాలకు

ఆంధ్రపత్రిక దినపత్రిక చదవండి.

మీరు నిత్యంప్రేమించే సువాసన

లావణ్యా

బ్యూటీ టాల్కమ్ పౌడర్

SUVARNA

HIRUSAH ENTERPRISES
KANCHIPURAM-631 501

మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు

శ్రీ వెంకట రెడ్డి

స్వచ్ఛమైన నేతి మిఠాయిలు

కోఠీ మరియు సిటీ బస్ స్టేషన్, హైదరాబాదు.

B.A.P

Phone No. 45229

నీ గుండె కార్చిన కన్నీళ్లు

రోజులుగా వూళ్లో లేనుగా ?" అన్నారు రంగారావుగారు.

అంతలో పిట్టలు కిచకిచలాడుతూ చేట ముందు వాలాయి.

"ఇదిగో ఇదీ విశేషం. చేట ముందు పెట్టుకోనివ్వవు. వెధవ గోల. ప్రాణాలు తినేస్తున్నాయి."

నవ్వారాయన. పిట్టల్ని ముచ్చటగా చూస్తూ "అవి నీకు అవసరం లేక పడేసిన వడ్లగింజల్ని తింటున్నాయిగానీ నీ ప్రాణాలెక్కడ తింటున్నాయి ?" అన్నారు.

"ప్రాణాలంటే ఏకంగా పాణాలే తినెయ్యాలేమిటి! వాటి గోల చాలు"

"పక్షుల కలకూజితాలలో సామగానం వినిపిస్తుందంటారు. గోల అంటావేమిటి ! చక్కగా వాటి భాషలో మాట్లాడుకుంటూ భోజనం చేస్తున్నాయి. నీ కొచ్చిన నష్టమేమిటి ?" అంటూ ఒంగి చేటలోవి బియ్యం గుప్పెడు అందుకుని, వాటి ముందు పడేశారు.

ఇంకాస్త ముందుకు వచ్చి ఆ పిట్టలు రెండూ ధైర్యంగా తినసాగాయి.

వసుంధరమ్మ చోద్యంగా చూస్తూ వుండిపోయింది.

మధ్య మధ్య విసుక్కుంటున్నా వసుంధరమ్మకు తను వడ్లగింజలు ఏరి పడేయటం, సమయానికి పిట్టలు వచ్చి వాలి వాటిని ఏరుకుని తినటం, వాటిని గమనిస్తూ బియ్యం ఏరటం వసుంధరమ్మకు నిత్యకృత్యాల్లో ఒకటైపోయింది సమయానికి ఇంట్లో వుంటే రంగారావుగారు కూడా ఆ కార్యక్రమంలో పాలు పంచుకోవటం, ఇద్దరూ పిట్టల గురించి నాలుగు పిట్ట మాటలు చెప్పుకుని సంబర పడటం, సరదా పుడ్తే మరి గుప్పెడు గింజల్ని వెదజల్లడం..

హఠాత్తుగా ఓ రోజు ఒక్క పిట్టే వచ్చింది.

'ఇంకో పిట్టేమయింది స్మీ!' అనుకుంది వసుంధరమ్మ

వచ్చిన పిట్ట నోరు తెరవలేదు. కిచ కిచలాడలేదు. మౌనంగా, దిగాలుగా చేట ముందు వాలింది. జాలి గొలిపేలా వసుంధరమ్మ కళ్లలోకి చూసింది.

వసుంధరమ్మ ఆశ్చర్యంగా చూసింది.

దీని గొంతేమయింది!?

అరవదేం!?

మొత్తుకోదేం!?

తినదేం!?

అసలింకో పిట్టేమయింది?

పిట్ట చాలాసేపు అలా కూర్చుని లేచి పోయింది.

'దీనికేమిటో వచ్చింది' అని నిట్టూర్చింది వసుంధరమ్మ.

పిట్ట మరునాడు వచ్చింది.

ఒక్కటే!

కోల్పోయిన స్వప్నలోంచి అప్పుడే కోలుకున్న దానిలా కీచుగా చిన్నగా కిచకిచలాడింది.

గింజలు తినలేదు.

వెళ్ళిపోయింది.

పిట్ట మూడోనాడూ వచ్చింది.

దాని కేకలు పెరిగాయి దాని చూపుల్లో భావాలు పెరిగాయి. వసుంధరమ్మ కేసి చూస్తూ... నా భావాలు అర్థం కావటం లేదా అన్నట్లు చూస్తూ... నా భాషైనా అర్థం కాదా అన్నట్లు అరుస్తూ...

గింజలు తినకుండానే ఎగిరిపోయింది పిట్ట!

ఆ రోజు భర్తతో చెప్పింది వసుంధరమ్మ,

"పిట్టల్లో ఒకటి రావటం లేదండీ. రెండోది వచ్చినా గింజ ముట్టడం లేదు. మొదటి రోజు మౌనంగా కూర్చుని వెళ్ళిపోయింది నాకేమీ అర్థం కాలేదు రెండో రోజు కొంచెం అరిచింది. వెళ్ళిపోయింది. ఎందుకో ఎవరికి తెలుసు ఆ మర్నాటి నుంచీ ఒకటే అరుపు గోల పిచ్చిగోల ఏమిటో బాబూ నాకేమీ అర్థం కావటం లేదు. ఇంతకూ ఆ మగపిట్ట ఏమయినట్లు?"

"పిల్లో, కాకో ఎట్టి తినేసి వుంటుంది పాపం" అన్నారు ఆయన బాధగా.

వసుంధరమ్మకూ చాలా బాధ కలిగింది.

'అయ్యో! పాపం! ఎంత పని జరిగిందీ!' అనుకుంది ఆవేదనగా

"మరి అదిపోతే దీనికేమండీ? లక్షణంగా తిని వుండక వ్రతం పట్టుకు కూర్చుంది. ఇలా అయితే ఇది పిల్లో కాకో తినకుండానే గుటుక్కుమంటుంది".

రంగారావుగారు ఏమీ అనలేదు. బాధగా, ఆలోచనగా తల పంకించారు. అంతే.

*　　　*　　　*

పిట్ట వస్తూనే వుంది.

వసుంధరమ్మ మాటల్లో వెధవగోల, సంతగోల చేస్తూనే వుంది. ఎక్కడ తింటుందో, తినకపోతే దాని కా శక్తి ఎక్కడి నుంచి వస్తుందో గింజ మాత్రం ముట్టదు.

ఆమె కళ్ళలోకి చూస్తూ, ఆమె చెవుల్లో సొద పెడ్తూ... గోల గోల!

వసుంధరమ్మకు క్రమంగా దాని గోలతో ముచ్చట, జాలి, బాధ అన్నీ నశించిపోయి విసుగెత్తి పోయింది

ఏమిటి దీని గోల! జత పిట్టపోతే దీనికేమిటట? ఆ పిట్టతోనే పుట్టిందా? ఆ పిట్టవెంటే పెరిగిందా? కళ్ళెదుట గింజలున్నాయి తినొచ్చుగా? ఊహూ. దీని సర్వస్వం పోయినట్టు, వెధవ పోజు ఈ ప్రపంచంలో ఎవరికెవరు! అవసరార్థం ఎన్నో బంధాలు, అనుబంధాలు. అంతవరకే. అంత మాత్రాన పోయిన దానితో జీవితమే పోతుందా? లేదే! ఈ మాత్రం అర్థం కాదా పిచ్చి మొద్దుకు! నిజమే. అవి రెండు ఎంతో అన్యోన్యంగా వుండేవి. దాంపత్య సుఖాన్ని అనుభవించేవి. అయితే మాత్రం పోయిన దాని కోసం ఇంత గోలా? ఇన్ని అరుపులా! అయినా వేలెడులేని ఈ పిట్ట ముండకు కామ దాహం కాస్త అధికంగానే వున్నట్లుంది బాబూ! సుఖమిచ్చే జత పిట్ట పోయే సరికి — ఓ — తెగ గింజుకుంటోంది! ఛీ ఛీ! సుఖం కోసం తపన పడ్తోందిగానీ తన ప్రాణమే పోయేది తెలుసుకోవటం లేదు అవివేకపు పక్షి! అయినా అంత పులకుంటే మరో పిట్టను చూసుకోవచ్చు కదా?

వసుంధరమ్మ రకరకాలుగా ఆలోచిస్తోంది. తన ఆలోచనల్ని భర్తకు చెబుతుంది. ఆయన ఏమీ అనరు. 'నీకిప్పుడర్థం కాదు' అంటారు. అంతే ఆమె కదీ అర్థం కాదు. పిట్ట అర్థరికి విసుక్కుంటుంది. చెంగుతో, చేతితో తరుముతుంది. దానిలోని వాంఛలకు విడ్డూర పడుతుంది. అసహ్యించుకుంటుంది. దాని పీడ వదిలించుకుందామని రకరకాల ప్రయత్నాలు చేస్తుంది.

అయినా పిట్ట వస్తూనే వుంది

చూస్తూనే వుంది.

అరుస్తూనే వుంది

ఆ భావాలకు భాష, ఆ భాషకు అర్థమూ తెలిస్తే...!

2

మద్రాసు నుంచి వాళ్ళ పెదబ్బాయి కృష్ణ ఉత్తరం రాసాడు, పెద్ద పండగ సందర్భంగా. తల్లిదండ్రులను అక్కడికే రమ్మనీ, చెల్లాయీ, తమ్ముడూ అక్కడికే వస్తున్నారనీ

ఎక్కడో ఓ చోట అందరూ కలుసుకోవటమే వాళ్ళకు కావలసింది కాబట్టి వెళ్ళ



డానికే నిశ్చయించుకున్నారు.

పండగ ఇంకా మూడు రోజులు వుండగానే బెర్తులు రిజర్వు చేయించుకుని ప్రయాణం అయ్యారు.

రాక రాక తమున్న చోటుకు వచ్చిన తల్లి దండ్రుల్ని ప్రేమ మీర గౌరవించాడు కృష్ణ కొడుకుకు తగిన ఇల్లాలు కోడలు ఇద్దరు మనవలూ చంక దిగలేదు తల్లి దండ్రుల దగ్గర ఇంకా చిన్నతనం పోని కూతురు, చిన్న కొడుకు వాళ్లిద్దరితో పోటీ పడ్డారు

పిల్లలతో పండుగ, దాంపత్య జీవితంలోని మాధుర్యపు తారస్థాయిని రుచి చూపింది. భార్య భర్తలిద్దరూ ఓపలేని ఆనందభారంతో సోలిపోయారు.

వారం రోజులూ పండుగే అయింది

"మీరిద్దరే అక్కడ వుండి ఏం చేస్తారు నాన్నగారూ పిల్లలతో కాలక్షేపంగా వుంటుంది ఇక్కడే వుండిపోండి" అన్నాడు, కృష్ణ పండుగ సందర్భంగా వాళ్ళు పొందిన తృప్తి వాళ్ళను అంగీకరింప జేస్తుందనే ఆశతో ?

"లేదు కృష్ణా ఈ రోజు ఇక్కడ లభించిన ఆనందం' రేపూ వుండిపోవాలని ఆశ పడటం అవివేకం ఎవరు ఎక్కడ వుండాలో అక్కడే వుండాలి. రేపే ప్రయాణం" అన్నారు రంగారావుగారు

అన్నట్టుగానే మరునాటికి ఆయన ప్రయాణానికి ఏర్పాట్లు జరిగాయి, శాశ్వతమైన పయాణానికి !

ఆ రాత్రి హఠాత్తుగా రంగారావుగారికి గుండెపోటు వచ్చింది చూస్తూ వుండగానే ఆయన శరీరపు గూటిలోంచి పిట్ట ఎగిరి పోయింది !

భౌతిక కాయాన్ని సొంతవూరికి చేర్చాలనే ఆలోచన వచ్చినా చాలా దూరాభారం కావటం, ఆయన కంటిపాపలనదగిన వాళ్లంతా చెంతనే వుండటం కారణంగా మద్రాసులోనే అంత్యక్రియలు ముగించారు

వసుంధరమ్మ నిశ్చేష్ట అయింది నిర్వీణ్ణ అయింది. ఆమె చైతన్యమంతా ఆయనతోనే పోయినట్లు స్థబ్ధురాలయింది,

ఇదేమిటి ! ఇదేమిటి ! ఏం జరిగింది ! ఏం జరిగింది ! ఏమిటో, ఏం జరిగిందో కూడా ఆమెకర్థం కావటం లేదు

తన చూపులకు గమ్యమై, తన మాటలకు శబ్దమై, తన హృదయానికి జీవమై తన ఉనికికే అర్థమైన ఆయన ఎక్కడికి ... ఎక్కడికి వెళ్ళినట్లు ! ?!

శ్రుతి లయల్లా, రాగ తాళాల్లా జీవన సంగీతానికే అందం అయిన తామిద్దరిలో ఒకరు . ఒకరు ఏమయినట్లు ! ?!

రెండు శరీరాలను ఒక్క మనో మంజూషలో బంధించుకుని ఊపిరి సలపని ఆ వుక్కిరి బిక్కిరిలో తీయనైన బాధను, ఓపలేని హాయిని అనుభవిస్తూన్న తమను ఎవరు ... ఎవరు విడదీసినట్లు ! ?!

తామిద్దరి మధ్య నున్న ఈ ప్రేమకు, అనుబంధానికి ఆలంబన ఏమిటి ? పిల్లలా ? కాదు పిల్లలు తనతోనే వున్నారు డబ్బా ? ఊహూ డబ్బూ తనకే వదలి వెళ్ళారు మరి కామమా ? కాదు కాదు ఆయన వెన్నెముకకు నాలుగేళ్ళ కితం దెబ్బ తగిలి తామిద్దరి మధ్యా ఆ ప్రసక్తే లేకుండా పోయింది మరి తామిద్దరి మనసులనూ కలుపుతూన్న, శరీరాలు దూరమై మరింతగా మనసుల ముడి బిగుసుకుంటూన్న ఆ కారణం ఏమిటి ?

ఔను ! రెండు ఆత్మల సంగమం !

రెండు మనసుల ఐక్య చిద్విలాసం ! !

రెండు జీవితాలకు ఒకే బాటను వేసిన పవిత్ర బంధం ! ! !

కొత్త టైపు మిషను !

పశ్చిమ జర్మనీలోని ట్రయంఫ్ – అడ్లెర్ కంపెనీవారు క్రొత్తరకం టైపు మిషన్ను తయారుచేశారు. దీనిని రెండు భాగాలుగా, కీబోర్డును కేరేజీని విడదీయవచ్చు దీనిని ఎస్.ఐ 1040 మోడల్ అని పిలుస్తారు. దీనివలన టైపిస్టుకు మరో సౌకర్యం కూడా లభిస్తుంది టైపుచేయ వలసిన వాక్యాలన్నీ ఒక తెరపై కన్పిస్తుంటాయి. అందువలన అవసరమైతే సవరణలు చేసుకోడానికి వీలవుతుంది. దీనిని హానోవర్ లోని ప్రదర్శనలో ప్రదర్శించారు.

పిల్లల సహకారంతో, ఓదార్పుతో, ప్రేమాభిమానాలతో మౌనంలోంచీ, మగత లోంచి కొంత బయటకు వచ్చినా వసుంధరమ్మ చూపు, మాట, ఆలోచన, కదలిక సర్వస్వం రంగారావుగారి స్మృతిని హత్తి పెట్టుకునే వున్నాయి కనిపించని పుష్పంలా రంగారావుగారు తన జ్ఞాపకాల పరిమళాలను ఆమె మనోవాటిక కుండిస్తూనే వున్నారు

వసుంధరమ్మ రోజుల తరబడి స్నానం చేయదు. తల దువ్వుకోదు అన్నం తినదు. పగలే చీకట్లు కమ్మినట్టు, పౌర్ణమినాడు అమవస ముసిరినట్లు, పూలు ముళ్ళయి పోయినట్లు, తేనె విషంగా మారినట్టు గుండె కోసే భావన, వేదన ! చుట్టూ, ఇందరున్నా ఆమెను భయంకరమైన ఒంటరితనం వెంటాడసాగింది; వేటాడసాగింది

నవ్వుతుంది ఏడుస్తుంది. ఒకోసారి పిచ్చిగా కేకలు పెడుతుంది

స్వామీ ! మీ రెక్కడికి వెళ్ళారు ? నా జీవితాన్నే మీరు తీసుకువెళ్తే నేనేం జీవించను ?

నా కంటిపాప మీ మూర్తి నంటుకుని వెళ్ళిపోయిందే, నేనేం చూడను ?

నా నవ్వులు మీ మెడను హారంగా ధరించి నడిచివెళ్ళారే, నే నెలా నవ్వను ?

నా చైతన్యం మీ పాదాలను కౌగిలించుకుని వెళ్లిపోయింది. ఈ బండను ఇక కదిలించే దేది ?

నా ఆశ మీతోపాటు సమాధి అయింది. ఆశ లేక మనిషి లేడే లేని నేను ఇంకా వున్నానా ? లేను ... లేను ప్రభూ

మిమ్మల్ని ఆ కటిక మట్టి నేలలో సమాధి చేశారు అయ్యో ! నే నెంత పాపిష్ఠిదాన్ని ! నా గుండె చీల్చి దాని లోపల మిమ్మల్ని సమాధి చేసుకోలేకపోయాను. అప్పుడు ... మీ రెప్పుడూ నాలోనే, నాతోనే వుండేవారు. అయినా ఇంకా .. ఇంకా నాకు గుండె వుందంటారా ? లేదు లేదు మీ ప్రాణాలోనే అది ఎగిరిపోయింది మీ దేహంతోనే అది ఛిదమైపోయింది నా కళ్లలో కరిగి కన్నీరైపోయింది ఆవిరై మేఘాల్లో కలిసిపోయింది. ఒట్టి కళ్ళే మిగిలింది ! కళ్ళెకి కన్నీళ్ళేమిటి ! కలతలేమిటె ! ఎందు కింత బాధ ! ఏమిటింత వేదన ! ఎవరిదీ శోధన !

ఊహూ. నాకు మరుపైనా కావాలి.

GET EVERY THING

All under one roof !!

* SINGER * RALLI
* JOHNSON * MECO
* KONARK

MIXERS

Available on

LUCKY - CUM - INSTALMENT SCHEME

for further Details Contact :

SRI LAKSHMI ENTERPRISES

Opp. DILSHAD TALKIES, SULTAN BAZAR.

HYDERABAD. PHONE 46966.

REPAIRS ALL BRANDS OF MIXERS

(ME/SLE/1/32).

అశేష ప్రజల
విశేష ఆదరాభిమానాలు పొంది
24 సం॥లు పూర్తిచేసుకొని
సిల్వర్ జూబ్లీకై పరుగులు తీస్తున్న
జెమిని పండ్లపొడి

వివిధ సైజులలో లభించును

గట్టి చిగుళ్ళకు, తెల్లని మెరిసే పండ్లకు, నోటి దుర్వాసన పోగొట్టుటకు, సాటిలేని మేటి పండ్లపొడి 'జెమిని'

భారతదేశంలో ప్రప్రథమంగా ప్రవేశపెట్టబడిన మురుగవచ్చు పండ్లపొడి 'జెమిని' పెప్పరమెంట్ లవంగ నూనెల అపూర్వ సమ్మేళనం.

తయారుచేయువారు PH. OFF-209 RESI-877

జెమిని కెమికల్ ప్రోడక్ట్స్

నీ గుండె కార్చిన కన్నీళ్లు

మరణమైనా కావాలి ఏదో ఒకటి కావాలి. అంతే అంతే. అంతే

"అమ్మా అమ్మా" పిల్లలు ఆదర్శాగా పిలిచే పిలుపు

తల్లి ఆవేదన నిండిన చూపు.

* * *

రెణ్ణెళ్ల తర్వాత కొడుకు వద్దన్నా వసుంధరమ్మ పట్టుబట్టి సొంత వూరికి వచ్చేసింది "ఆయన చెప్పారుగా కృష్ణా. ఎక్కడికి వెళ్ళ వలసిన వాళ్లు అక్కడికే వెళ్ళాలి ఎక్కుండుండ వలసిన వాళ్ళు అక్కడే వుండాలి" అని అన్నది

కొంత కాలం తోడుగా వుండి వెళ్ళాలని కూతురు, కోడలు కూడా ఆమె వెంట వచ్చారు ఇక్కడికి వచ్చీరాగానే రంగారావుగారి స్మృతులు మరీ అధికం అయ్యాయి వసుంధరమ్మకు. ఇంట్లోని గాలి అంతా ఆయన వూర్పులతోనే నిండివున్న భావన కలిగింది వేదన మిగిలింది

ఉదయం పది గంటలు.

ఆ సమయానికి అలవాటుగా, పరధ్యానగా చేట అందుకుంది రెండు గ్లాసుల బియ్యం పోసుకుని వసారాలో చతికిల బడింది ఆమె చూపు ఎక్కడో వుంది ఆమె మనసు ఎక్కడో వుంది. ఆమె ఆలోచన ఎక్కడో వుంది. వేళ్లు మాత్రం బియ్యాన్ని గెలుకుతున్నాయి.

"కిచ కిచ ... కిచ కిచ"

పరిచయమైన శబ్దం !

ఉలికి పడి చూసింది వసుంధరమ్మ.

చిన్నారి పిట్ట !

గుండెను కోతపెట్టేంత దైన్యంగావుంది!

హృదయం ద్రవించేంత శల్యావశిష్టమై వుంది !

జాలిగా, జాలిజాలిగా, దీనంగా, దీనాతి దీనంగా వసుంధరమ్మ కళ్ళలోకి చూస్తోంది. కిచకిచమని అరుస్తోంది

వసుంధరమ్మ విసుక్కోలేదు "హుష్" అంటూ అదిలించలేదు. కోపంగా విదిలించలేదు. చీరె చెంగుతో తరిమి కొట్టలేదు. దాని గోల తప్పించుకోవాలని చూడలేదు

నిదానంగా, బాధగా, ఆప్యాయంగా చూసింది, దాని కళ్ళలోని భావాలు అర్థమైన దానిలా, దాని గుండెలోని కన్నీళ్లు తెలిసిన దానిలా !